ప్రజాశక్తి

బుధవారం 04 అక్టోబర్ 2023


మానవహారంలో మాట్లాడుతున్న రాధాకృష్ణ

కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను బర్తరఫ్ చేయాలి

- రైతుకార్మిక ప్రజా సంఘాలు డిమాండ్
- కలెక్టరేట్ ఎదుట ప్రజాసంఘాలు ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉత్తరప్రదేశ్ లక్కింపూర్‌లో నలుగురు రైతుల హత్యకు కారకుడైన కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ప్రధాన ఆరకూడని రైతు కార్మిక ప్రజాసంఘాల నేతలు పేర్కొన్నారు. వెంటనే కేంద్రమంత్రిని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట కేంద్ర కార్మిక రైతు సంఘాల పిలుపు మేరకు బ్లాక్ డేలో భాగంగా గాంధీ విగ్రహం సమీపంలో నిరసన తెలిపారు. జి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన నిరసనలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. నలుగురు రైతులను హత్య చేసిన అసిస్‌మిశ్రాను, బిజెపి గుండాలను కఠినంగా శిక్షించాలన్నారు. అదే విధంగా కేంద్ర హోంశాఖ సహాయం మంత్రిని మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలనిడిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బ్లాక్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, పేదలు, కార్మికులు, సామాన్య ప్రజల సమస్త ప్రజల ప్రయోజనాలను నరేంద్ర మోడి ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. బ్యాంకులలోని రూ.లక్షల కోట్లు కార్పొరేట్లకు ఉదారంగా అందజేస్తూ, 9 సంవత్సరాల కాలంలో దాదాపు రూ.12 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ పేరుతో రుణమాఫీ చేసిందన్నారు. వ్యవసాయ సంక్షోభం ఫలితంగా అప్పుల ఊబిలో కూరుకు పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల రుణాలు మాఫీ చేయడానికి మోడీ ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీల రుణాలు మాఫీ చేయడం కాదు. రైతుల రుణాలు మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్.రాధాకృష్ణ ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, ఎస్‌యు సి ఐ జిల్లా నాయకులు నాగన్న, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు తిమ్మప్ప రైతు స్వరాజ్య వేదిక జిల్లా నాయకులు పోతుల శేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.వెంకట్ రాముడులు మాట్లాడారు. ఇప్పటికైనా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను మంత్రివర్గం నుండి తొలగించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసనలో చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ సి.గురు శేఖర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.నగేష్ ,జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర, సిఐటియు నగర నాయకులు సాయిబాబా, ఎఐటియుసి నాయకులు చంద్రశేఖర్, సిఐటియు నాయకులు నరసింహులు, విజయ్, ప్రభాకర్, లక్ష్మీపురం ఎ. ఆంజనేయులు, ఒర్వకల్ మండలం సిఐటియు నాయకులు శ్రీధర్, ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎ. కృష్ణ, జిల్లా నాయకులు జి.ఆంజనేయులు, మృత్యుంజయ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హుస్సేనయ్య ,నాగన్న రైతు కూలీ సంఘం నాయకులు వెంకటస్వామి పాల్గొన్నారు.



నిరసనలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలి

- కార్మిక సంఘాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకుని వచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుకు జరిగే సంఘటిత పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్మిక సంఘాల నేతలు కోరారు. మంగళవారం ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య (ఆవిర్భావ దినోత్సవం) కలెక్టరేట్ ఎదుట సిఐటియు, ఎఐటియుసి, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మానవహారం చేపట్టారు. సిఐటియు నగర అధ్యక్షులు నరసింహులు ఎఐయుటిసి నగర అధ్యక్షులు వెంకటేశులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, ఎఐయుటియుసి జిల్లా నాయకులు నాగన్నలు మాట్లాడుతూ ప్రపంచ కార్మికులందరూ సంఘటితం చేయడానికి ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్యను ఏర్పాటు చేశారన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో పాలకవర్గాలు అవలంబిస్తున్న దోరణలకు వ్యతిరేకంగా కార్మిక ఉద్యమాలు నువ్వెత్తున ఎగిసి పడుతున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తలకు దేశ సంపదను దోచి పెట్టడానికి కార్మిక చట్టాలు అడ్డంగా ఉండడంతో వాటిని రద్దుచేసి నాలుగు కోడ్‌లుగా మార్పు చేసిందన్నారు. కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కొన్ని రాష్ట్రాలలో 12 గంటల పని దినాలను అమలు చేస్తూ, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారన్నారు. వీటిని నివారించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నాయన్నారు. పాలకవర్గాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సంగటితమై ప్రపంచవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు చేపట్టడానికి ప్రతిజ్ఞ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి సాయిబాబా, విజయ్, నగరకార్యదర్శి చంద్రశేఖర్, ఆటో యూనియన్ నాయకులు ప్రభాకర్, మహమ్మద్, కృష్ణారెడ్డి,రాము, సిఐటియు నాయకులు సుధాకరప్ప, అబ్దుల్‌దేశాయ్, యేసు, ఎఐటియుసి నాయకులు రామాంజనేయులు, పురుషోత్తం, నల్లన్న, రేణుక పాల్గొన్నారు.

ఫస్ట్ లెవెల్ చెక్ ప్రక్రియకు ఏర్పాట్లు

- కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెక్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. విజయవాడ నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 7020 బ్యాలెట్ యూనిట్లు, 5460 కంట్రోల్ యూనిట్లు వచ్చాయన్నారు. వాటి స్కానింగ్ ప్రకియ జరుగుతోందన్నారు. ఫార్మ్-6కు సంబంధించి 69వేల వరకు రాగా వాటిలో ఇంకా 1064 పెండింగ్ ఉన్నాయని, ఫార్మ్-7 కు సంబంధించి 7,692 పెండింగ్ ఉన్నాయని, ఫార్మ్-8కు సంబంధించి 2,247 ఉన్నాయని, వీటన్నింటినీ పూర్తి స్థాయిలో పరిశీలించి, డాక్యుమెంటేషన్ చేశామన్నారు. కేవలం ఎలెక్ట్రోల్ రోల్‌లో అప్‌డేషన్ మాత్రమే పెండింగ్ ఉందని కలెక్టర్ వివరించారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ కె.మధుసూదన్‌రావు, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, ఇఆర్‌ఒ మల్లిఖార్జునుడు, రమ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

కెజిబివిలో ఆకలి కేకలు

- మెను పాటించని ప్రిన్సిపల్ - విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల దురుసు ప్రవర్తన
- భయంతో సమస్యలు చెప్పేందుకు వెనకాడుతున్న విద్యార్థినులు

ప్రజాశక్తి - హోళగుంద

హోళగుంద కెజిబివి విద్యార్థినులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. హోళగుంద కస్తూరిబా ప్రిన్సిపల్ చేతివాటం కారణంగా విద్యార్థినులకు మెను ప్రకారం భోజనాలు అందడం లేదు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల కూడా ప్రిన్సిపల్ దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం. సమస్యలు చెప్పేందుకు భయంతో విద్యార్థులు వెనుకాడుతున్నట్లు తెలిసింది.

కెజిబివిలో ప్రస్తుతం 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 238 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. రోజూ నాణ్యమైన టిఫిన్, భోజనాలు అందించాల్సి ఉంది. ఏ రోజూ ప్రిన్సిపల్ నిబంధనలు పాటించిన దాఖలాలు లేవని విమర్శలు వినిపిస్తున్నాయి. తానొక బాధ్యత గల సంస్థలో పని చేస్తున్నాననే భావన లేకుండా ప్రిన్సిపల్ స్వతహాగా నిబంధనలు తయారు చేసుకుని ఆమె చెప్పిందే వేదం అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.


భోజనం చేస్తున్న విద్యార్థులు

ఏజెన్సీలతో ప్రిన్సిపల్ లోపాయికారి ఒప్పందం

నిత్యావసర వస్తువులు అందించే ఏజెన్సీలతో లోపాయికారి ఒప్పందం వల్ల నాణ్యత, పరిమాణం లేని సరుకులతో పిల్లలకు వంటలు చేస్తున్నట్లు తెలిసింది. వంట చేసే సమయంలో విద్యార్థినుల సహాయం తీసుకుంటున్నారు. పిల్లలతో చపాతీలు చేయించడం, కూరగాయలు కోయడం వంటి పనులు చేయిన్నట్లు సమాచారం.

విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల దురుసు ప్రవర్తన

కెజిబివిలో చదివే పిల్లలను చూసేందుకు వచ్చే తల్లిదండ్రుల పట్ల ప్రిన్సిపల్ దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు తెలిసింది. 'ఇష్టముంటే ఇక్కడ చదివించండి. లేకపోతే మీ పిల్లలను తీసుకెళ్లండి' అంటూ ఘాటుగా మాట్లాడుతూ అవమాన పరుస్తున్నట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలను జైలులో వదిలామా, లేక కెజిబివి విద్యాలయంలో వదిలామ అనే అనుమానం కలుగుతోందని పేర్కొంటున్నారు. విద్యార్థినులు కూడా ప్రిన్సిపల్ భయానికి తమకు ఎన్ని సమస్యలు ఉన్నా చెప్పేందుకు వినకాడుతున్నారు. సమస్యలను తల్లిదండ్రులకు, విలేకరులకు, విద్యార్థి సంఘాల నాయకులకు, జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు చెబితే 'మీ సంగతి చూస్తాను' అంటూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. విద్యాలయంలో సమస్యలు గుట్టు చప్పుడు కాకుండా అక్కడికొచ్చే వారికి అన్ని మంచిగా ఉన్నాయని నమ్మబలికించడంలో ఆమెకు ఎవరూ సాటి లేరని తల్లిదండ్రులు చెబుతున్నారు.

అవినీతికి పాల్పడుతున్న ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున

నాణ్యమైన భోజనాలు అందించకపోవడమే కాకుండా అవినీతికి పాల్పడుతూ విద్యార్థినుల తల్లిదండ్రుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి. బాధ్యతాయుతమైన విద్యాలయంలో ఉంటూ, మారుమూల మండలం, ఇక్కడ జిల్లా అధికారుల పర్యవేక్షణ కరువని భావించి ఇష్టారాజ్యాంగ వ్యవహరించడం సరికాదు. ఆమె పద్ధతి మార్చుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం.



జి.పుల్లయ్య ఇంజనీరింగ్‌లో ఎన్‌సిసి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జి.పులయ్య ఇంజనీరింగ్ కళాశాలకు ఎన్‌సిసి విభాగం మంజూరైనట్లుగా 28వ ఆంధ్ర బెటాలియన్ కమాండెంట్ కల్నల్ అక్షయ్ మాథూర్ తెలిపారు. ఇందులో భాగంగా నేడు ఆయన కళాశాలను సందర్శించారు. కళాశాలలోని మౌలిక సదుపాయాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్‌సిసి వలన కలుగు లాభాలను వివరించారు. బి.టెక్ అనంతరం సాయుధ దళాల్లో ఆఫీసర్‌గా ఎంపిక కావడానికి ఇది తొలిమెట్టు అన్నారు. అనంతరం 40 మందిని ఎంపిక చేసినట్లుగా తెలిపారు. కళాశాల స్పెషల్ ఆఫీసర్ వై.పాండురంగయ్య, ప్రిన్సిపల్ సి. శ్రీనివాసరావు విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య జి. శశి కుమార్ ఎఎన్‌ఒఎం మధు శేఖర్, సిటిఒబి, రవిచంద్ర 28వ బెటాలియన్ సిబ్బంది సుభాష్ , సిబ్బంది లక్ష్మయ్య పిడిలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బెటాలియన్ కమాండెంట్ అక్షయ్ మాథూర్

గెలిపిస్తే బాధ్యతగా పనిచేస్తా : టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే బాధ్యతగా పనిచేస్తానని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జీ టిజి భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని 51వ వార్డులో ఇంటింటికి తిరిగి మినీమేనిఫెస్టో గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ కర్నూలును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. నగరంలోని వార్డుల్లో చాలా సమస్యలు ఉన్నాయని చెప్పారు. పబ్లిక్ టాయిలెట్స్ వద్ద నిర్వహణ సరిగ్గా లేదని స్థానికులు మొరపెట్టుకున్నారని చెప్పారు. విద్యుత్ స్తంభాల సమస్య ఏ వార్డుకు వెళ్లినా చెబుతున్నారని భరత్ తెలిపారు. మహిళలు, యువత, వృద్ధులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకుంటామన్నారు. టిడిపి నేతలు గణేష్, రామకృష్ణ, శీను, పాల్‌రాజ్, విశ్వనాధ్, గోపినాథ్, హరిబాబు పాల్గొన్నారు.


టిడిపి మేనిపెస్టోను వివరిస్తున్న టిజి.భరత్


ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు షరీఫ్ తదితరులు

చెత్త పన్ను రద్దు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

చెత్తపన్ను, పెంచిన అధిక ధరలను తక్షణమే రద్దు చేయాలని సిపిఎం కర్నూలు నగర నాయకులు కోరారు. కర్నూలు నగరంలోని రెండవ వార్డు లక్ష్మణ్ దాస్ వీధిలో 66 ,77 ఇంటి ముందు వీధి దీపం వెలగడం లేదని అక్కడ పందుల స్వైర విహారం ఎక్కువగా ఉందని, తక్షణమే నివారించాలని నగరపాలక సంస్థ కమిషనర్‌ను, మేయర్‌ను డిమాండ్ చేశారు. సిపిఎం చేపట్టిన వార్డులలో పాదయాత్రలలో భాగంగా ప్రజల సమస్యలను నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మొహమ్మద్ షరీఫ్, షేక్‌శాలిబాష, షేక్‌బాబు, షేక్ గౌస్ బాషలు కలిసి వార్డులో పర్యటించారు. వివిధ రకాల సమస్యలను ప్రజలు సిపిఎం నాయకుల దృష్టికి తెచ్చారు. వైసిపి ప్రభుత్వంలో కరెంటు, ఆర్‌టిసి చార్జీలు,నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ఎక్కడ చూసినా కాలువలు నిండి పొర్లుతున్నాయని చెత్తా సరిగ్గా ఎత్తడం లేదని ప్రజలు వారి దృష్టికి తెచ్చారు. తక్షణమే కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్, మేయర్ కలిసి వార్డు పర్యటన చేసి పరిష్కరించాలని షేక్ మొహమ్మద్ షరీఫ్ అన్నారు. గడియారం హాస్పిటల్‌కు డాక్టర్లను, సిబ్బందినిమించాలని, మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అబ్దుల్ రెహమాన్, షేక్‌షా వలి, విజయ్, మహేష్, వెంకన్న పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రారంభించిన ఎమ్మెల్యే లు

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్ /కర్నూలు క్రైం/మద్దికేర /తుగ్గలి

జనగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పాణ్యం, కోడుమూరు, పత్తికొండ నియోజకవర్గాల పరిధిలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పర్యవేక్షించారు. పాణ్యం నియోజ్వర్గం కల్లూరు మండలం శరీన్‌నగర్‌లో కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు మండలం దిన్నెదేవరపాడులో ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్,పత్తికొండ నియోజవర్గం తుగ్గలి, మద్దికెర మండలాల్లో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పాల్గొన్నారు.

కర్నూలు హాస్పిటల్ : పాణ్యం నియోజకవర్గ పరిధి కల్లూరు అర్బన్ శరీన్ నగర్ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్యెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నగర మేయర్ బివై.రామయ్య,నగర కమిషనర్ భార్గవ్ తేజ ప్రారంభించారు. వైద్య పరీక్షలను ఎమ్మెల్యే కాటసాని దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాశపోగు జయరాముడు, సంగాల సుదర్శన్ రెడ్డి, మిద్దె చిట్టెమ్మ, వైసిపి నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కర్నూలు క్రైమ్ : కర్నూలు మండలం దీన్నేదేవరపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ పాల్గొన్నారు. కార్యకర్తలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. వైద్య శిబిరాని పరిశీలించి, వైద్య పరీక్షలు చేసి, రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులను కోరారు. ఎంపిపి వెంకటేశ్వరమ్మ, హరినాథ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మహబూబ్ బాషా, వైద్యులు పాల్గొన్నారు.

మద్దికేర: మద్దికేర మండలం ఎం.అగ్రహారంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ బిపి, షుగర్, థైరాయిడ్, జ్వరం, ఆపరేషన్ సంబంధించి ఏ వ్యాధి అయినా వాలంటీర్లు, ఆశ వర్కర్లు ద్వారా తెలిపి తద్వారా చికిత్స పొందవచ్చని అన్నారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

తుగ్గలి: రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. రాతన గ్రామంలో జగనన్న సురక్ష పథకాన్ని ఆమె ప్రారంభించారు.వృద్ధులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. సర్పంచ్ రాచప్ప, తహశీల్దార్ రవి, వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ జె.సుధాకర్ , వేదికపై ఎంపిపి


ఎమ్మెల్యే కాటసానికి బిపి చెక్ చేస్తున్న వైద్యులు


వృద్ధురాలికి కళ్లద్దాలు పెడుతున్న ఎమ్మెల్యే శ్రీదేవి


ఎమ్మెల్యే సుధాకర్‌కు రక్తపరీక్ష చేస్తున్న ఎంపి డాక్టర్ సజీవ్‌కుమార్

జగన్ పేదల పక్షపాతి : ఎంపి, ఎమ్మెల్యే

ప్రజాశక్తి -సి బెళగల్

జగన్ పేదల పక్షపాతి అని వచ్చే ఎన్నికల్లో ఇంటిల్లి పాది ఓటు వేయాలని కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. మంగళవారం ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వారు పర్యవేక్షించారు. ముందుగా 14 రకాల పరీక్షలపై అడిగి తెలుసుకొని ఎంపీ ఎమ్మెల్యేలు ఒకరికొకరు పరీక్షలు చేసుకొన్నారు. అనంతరం సభలో ఆరోగ్యంపై పేదల కోసం రాజశేఖర్ రెడ్డి 350 రోగాలకు ఆరోగ్యశ్రీని తెచ్చారని, జగన్ 1200 రోగాలకు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. అలాంటి జగన్‌కు ఇదొక్క సారి గెలిపించాలన్నారు. ఎంపిపి బొంతల మునెప్ప, ఇంచార్జి ఎంపిడిఒ శ్రీనివాసులు, ఇఒఆర్‌డి సందీప్, ఎంపిటిసి ఈరన్న గౌడ్, తహసీల్దార్ శేషఫణి, సర్పంచి పాండురంగన్న, సచివాలయం కన్వీనర్ తులసి రెడ్డి, కార్యదర్శి నాగరాజు, వైద్యులు మిథున్ రెడ్డి, సునీత, హరిచంద్రుడు, అనిల్ పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సుమలత

శంకరాస్ డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

రాయలసీమ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సెటిల్ బ్యాట్‌మెంట్ టోర్నమెంటులో శంకరాస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు నంద్యాల జిల్లాలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన టోర్నీలో పాల్గొని రన్నర్‌గా నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాసులు తెలిపారు. రన్నర్‌గా నిలిచిన విద్యార్థులను కళాశాల మేనేజ్‌మెంట్ , ప్రిన్సిపల్ , అధ్యాపకులు అభినందించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సుమలత, ఫిజికల్ డైరెక్టర్ మద్దయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి : ప్రజాసంఘాల డిమాండ్

ప్రజాశక్తి-వెల్దుర్తి

రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రాల్లో బ్లాక్ డే నిర్వహించారు. రైతులు పండించే పంటకు తక్షణమే గిట్టుబాటు ధరలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాలను సిఐటియు జిల్లా కార్యదర్శి జె.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. వెల్దుర్తి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద బ్లాక్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ఉపాధి భద్రత కల్పించాలన్నారు. పని దినాలు పెంచి రోజువారి కూలీ రూ.600 ఇవ్వాలని, కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా కేంద్ర ప్రభుత్వం మార్చిందని, తక్షణమే 44 చట్టాలను అమలు చేయాలని, మూడు నల్ల చట్టాలకు పోరాడిన రైతులులకు ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా రూ.20 లక్షలు ఇవ్వాలని, రైతు పై తుపాకితో బిజెపి మంత్రి కాల్చి చంపాడని, ఆ మంత్రిని తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల నాయకులు రాజు మాట్లాడారు.

గూడూరు : కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని లకింపూర్‌లో రైతులపై అతికిరాంతంగా వాహనం నడిపిన ఐదుగురు చావుకు కారణమైన వాడి తండ్రి హోంమంత్రి అజయ్ విశ్రాంతి పదవి నుంచి తొలగించాలని సిఐటియు మండల కార్యదర్శి జె.మోహన్ బ్లాక్ డే సందర్భంగా బస్టాండ్ లోని నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు రంగన్న, కృపా శేఖర్, హమాలీ సంఘం నాయకులు సురేష్, అబ్రహం, ఏసేపు, కోల రవి, పాల్గొన్నారు.

తుగ్గలి : కేంద్రమంత్రి అజయ్ మిశ్రాను తక్షణమే పదవి నుంచి తొలగించి ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్ చేస్తూ తుగ్గలిలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు ఈశ్వరప్ప ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడారు.



గూడూరులో మాట్లాడుతున్న జె.మోహన్


వెల్దుర్తిలో మాట్లాడుతున్న జె.నాగేశ్వర్‌రావు


తుగ్గలిలో మాట్లాడుతున్న శ్రీరాములు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహిస్తున్నట్లు మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని హళ్వి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు ఎలా అందుతున్నాయో, ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామస్థాయిలో ప్రతి ఇంటికీ ప్రభుత్వ సేవలు అందించడానికి వాలంటీర్, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం వ్యవస్థలను తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రజలు కూడా ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, ఏకం రెడ్డి, రామన్న గౌడ్, చెన్నప్ప, బసవ ప్రభు, సర్పంచి క్రాంతి సిద్ధన్న గౌడ్, దర్గా సాహెబ్, ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, అనిల్ కుమార్, చౌదరి బసవరాజ్, గోపాల్ రెడ్డి, భీమేష్ పాల్గొన్నారు.


పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ఆర్‌టిసి ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి - ఆదోని

ఆర్‌టిసి ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో కార్యదర్శి అజీం ఖాన్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు, సీనియర్ నాయకులు మహానంద రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్‌టిసి డిపో ముందు ప్రసాద్ అధ్యక్షతన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెండింగ్ గ్రాట్యుటీ ఇవ్వాలని, అద్దె బస్సులను ప్రభుత్వమే నడపాలని కోరారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, కార్మికులకు పనిభారం తగ్గించాలని, కొత్త బస్సులు కొనుగోలు చేసి రిక్రూట్‌మెంట్ చేపట్టాలని కోరారు. ఆర్‌టిసి డ్రైవర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్‌డిటి ఆధ్వర్యంలో 'స్వచ్ఛతే సేవ'

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ఆర్‌డిటి స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతే సేవ'లో భాగంగా పరిశుభ్రత - శ్రమదానం నిర్వహించారు. మంగళవారం గ్రామంలోని ఎస్సీ కాలనీ ఎబిఎం చర్చి నుంచి గుడ్డెను బావి వరకు చీపురులతో రోడ్లపై ఉన్న చెత్తను సర్పంచి మొగతాల్ అరుణ్ కుమార్, ఆర్‌డిటి, పొదుపు గ్రూపు సభ్యులతో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు. పొదుపు గ్రూపు సభ్యులు మాణిక్యమ్మ, రంగమ్మ, రత్నమ్మ, పద్మ, ఆర్‌డిటి సిబ్బంది నరసప్ప, నాగన్న, ఫిలిప్పీ పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలోని బాపురం గ్రామంలో అనాథలుగా మిగిలిన ఇద్దరు పిల్లలకు నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన మంజునాథ్, శారదమ్మలకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంజునాథ్ పదేళ్ల క్రితం మృతి చెందారు. శారదమ్మ అప్పటి నుంచి కూలీ పని చేసుకుంటూ పిల్లలు గణేష్, పూజలను చదివించేవారు. ఆమె కూడా 10 రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. తల్లిదండ్రులు ఇద్దరూ మృతి చెందడంతో పిల్లలు అనాథలుగా మిగిలారు. విషయం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర నాయకులు, కర్నూలు జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి మంగళవారం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పూజకు కస్తూరిబా గాంధీ రెసిడెన్సియల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ వరకు, గణేష్‌కు ప్రయివేట్ ఫౌండేషన్ ద్వారా చదువుకోవడానికి ఏర్పాటు చేశారు. గణేష్, పూజ పెద్ద నాన్న, గ్రామస్తులు వారం తర్వాత పంపిస్తామని తెలిపారు. సురేంద్రరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శేషాద్రి రెడ్డి, వాల్మీకి రాఘవేంద్ర, కురువ వీరన్న, పులి నరేష్, రామానాయుడు, పద్మనాభం, అశోక్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమం

- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు
- రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 'బ్లాక్ డే'

ప్రజాశక్తి - ఆదోని

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు కోరారు. మంగళవారం ఎఐటియుసి పట్టణ అధ్యక్షులు వెంకన్న అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు. ఆదోనిలోని ప్రకాశ్ థియేటర్ సమీపంలో మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు మల్లికార్జున, ఎంకప్ప, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. రైతాంగ ఉద్యమం సందర్భంగా రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయడం లేదన్నారు. రైతాంగ ఉద్యమం సందర్భంగా మరణించిన 730 మందిని నేటికీ ఏ రకంగాను ఆదుకోలేదని విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌లో లఖింపూర్ ఖేర్‌లో ఐదుగురు రైతులపై జీపుతో తొక్కించి వారి మరణానికి కారణమైన కేంద్ర మంత్రి కుమారుని ఇప్పటివరకు అరెస్టు చేయకుండా, కేంద్ర సహాయ మంత్రిని బర్తరఫ్ చేయకుండా బిజెపి ప్రభుత్వం వారికి వత్తాసు పలుకుతోందని మండిపడ్డారు. సిఐటియు జిల్లా నాయకులు ఈరన్న, సిఐటియు సీనియర్ నాయకులు మహానంది రెడ్డి, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్, సిఐటియు మండల కార్యదర్శి బి.వీరారెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు శేఖర్, కార్యదర్శి అయ్యప్ప, వ్యకాస మండల నాయకులు గోవిందు, రేహమాన్, ఈరన్న, గోపాల్, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఒ.బి.నాగరాజు, జిల్లా సమితి సభ్యులు కల్లుబావి రాజు, వైటి.భీమేష్, ఎం.ప్రకాష్, బికెఎంయు నియోజకవర్గ అధ్యక్షులు గంగన్న, రైతు సంఘం ఆదోని అధ్యక్ష, కార్యదర్శులు చిన్న నరసప్ప, ఎల్లప్ప, బసాపురం ఈరన్న, గోవిందు, చిన్న, రామదాసు పాల్గొన్నారు. **కౌతాళం**లో వాల్మీకి సర్కిల్ దగ్గర అఖిలపక్ష రైతు సంఘం నాయకులు నిరసన చేపట్టారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య, రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి జగదీష్, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశులు, మేలిగేరి ఈరన్న, రైతుసంఘం నాయకులు ఉల్లిగయ్య, రామలింగ, సత్యప్ప, ముకప్ప, రైతు కూలీ సంఘం నాయకులు నాగేంద్రప్ప, మాబాష, ఖాదర్ బాషా, కెవిపిఎస్ నాయకులు మారయ్య, మల్లన్నహట్టి తాయప్ప పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** తహశీల్దార్ కార్యాలయం నుంచి వైఎస్ఆర్ సర్కిల్, సోమప్ప సర్కిల్, గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. వామపక్ష రైతు, కార్మిక సంఘ నాయకులు గోవిందు, హనుమంతు, పంపన్న గౌడ్, రాజు, సత్తన్న, సంజీవ, రైతు, కార్మిక సంఘాలు, యువజన సంఘం నాయకులు లక్ష్మీనరసయ్య, అబ్దుల్, ప్రసాద్, బాలు రాజు, రాముడు, సురేష్, జబ్బార్, వీరేష్, సుంకన్న, రామాంజనేయులు, భీమన్న, నాగప్ప, బాష, రాజు, రాముడు, లక్ష్మణ్ పాల్గొన్నారు. **ఆస్పరి** చౌరస్తాలో ప్రజా సంఘాల నల్ల రిబ్బను కళ్లకు కట్టుకుని నిరసన చేపట్టారు. ముఖ్య అతిథిగా వ్యకాస జిల్లా కార్యదర్శి కెవి.నారాయణ హాజరయ్యారు. రైతు, వ్యకాస నాయకులు హనుమంతు, బాలకృష్ణ, రంగస్వామి, మల్లేష్, మధురెడ్డి, రామాంజినేయులు, రంగప్ప, ఈరన్న, వీరేష్, శివ, లక్ష్మన్న, సురేంద్ర, నరేంద్ర, ఏసోపు, ప్రకాష్ పాల్గొన్నారు. **దేవనకొండ**లో తహశీల్దార్ కార్యాలయం దగ్గర గాంధీ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. వ్యకాస మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ బాష అధ్యక్షత వహించారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, సిఐటియు సీనియర్ నాయకులు నాగేష్, మండల కార్యదర్శి అశోక్, రైతు సంఘం మండల కార్యదర్శి సూరి, ప్రజాసంఘాల నాయకులు రంగన్న, మహేంద్ర, రాము, రాముడు, శ్రీనివాసులు, సుంకన్న, సుధాకర్ పాల్గొన్నారు. **మంత్రాలయం** తహశీల్దార్ కార్యాలయం వద్ద నరసన చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి హెచ్.జయరాజు, నాయకులు వీరేష్, ఎస్.వీరేష్, టి.ప్రాణేష్, జి.అంజి, లక్ష్మన్న పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని ఎమ్మిగనూరు, కర్నూలు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు, ఎఐటియుసి నాయకులు రాముడు నాగప్ప, సిఐటియు నాయకులు వీరేష్, లింగన్న, వెంకటేష్, చాంద్, రాకేష్, రవి, నాగేష్, మున్నా, వీరేష్ నాయుడు పాల్గొన్నారు. **ఆలూరు** అంబేద్కర్ సర్కిల్‌లో సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి.నారాయణ స్వామి, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, సిఐటియు మండల ఉపాధ్యక్షులు షాకీర్, మండల నాయకులు శేఖర్, విఠల్, హమాలీ యూనియన్ నాయకులు నాగరాజు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా, ఉపాధ్యక్షులు గోవర్ధన్, ఎఐటియుసి తాలూకా అధ్యక్షులు శివ, హమాలీ యూనియన్ నాయకులు మల్లికార్జున, నాగరాజు, బండయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.


ఆదోనిలో మాట్లాడుతున్న వెంకటేశులు



ఎమ్మిగనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



ఆస్పరిలో మాట్లాడుతున్న కెవి.నారాయణ



'సురక్ష'ను వినియోగించుకోండి

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి
- 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రారంభం

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో భాగంగా ఆదోనిలోని అరుణ్ జ్యోతి నగర్ ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల వద్ద మంగళవారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ప్రారంభించి ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అక్కడ వైద్యులతో కంటి పరీక్ష చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ ఉచిత ఆరోగ్య సేవలు అందించాలన్న ఉద్దేశంతోనే ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్ష నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలను నిర్వహించాలని చెప్పారు. ప్రతి మండల, మున్సిపాలిటీలో రోజుకో శిబిరం చొప్పున నిర్వహిస్తున్నామని వైద్యాధికారులు తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యమూ కలుగకుండా వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డికి సూచించారు. శిబిరంలో రోగులకు నిర్వహిస్తున్న పరీక్ష గదులను తనిఖీ చేస్తూ సంబంధిత మెడికల్ అధికారులు, సిబ్బందికి సూచనలు జారీ చేశారు. శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ కౌంటర్‌లో కూరగాయలను, ఆకుకూరలను, మిల్లెట్స్‌తో తయారు చేసిన వంటకాల ప్రదర్శనను పరిశీలించారు. మున్సిపల్ ఛైర్మన్ శాంత, డిప్యూటీ డిఎంహెచ్ఒ సత్యవతి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, కౌన్సిలర్ అశోక్, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, రామలింగేశ్వర యాదవ్ పాల్గొన్నారు. **కౌతాళం** జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో సర్పంచి పాల్ దినకరన్ అధ్యక్షతన 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ నాగరాజు గౌడ్, నాయకులు వీరసేనారెడ్డి, ఏకం రెడ్డి, రామన్న గౌడ్, ఎంపిపి అమ్రేష్, జడ్‌పిటిసి రాధా ప్రియదర్శిని, కోఆప్షన్ సభ్యులు మాబు సాబ్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, చౌదరి బసవరాజు, వడ్డే రాముడు, ఎంపిడిఒ సుబ్బరాజు, తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. **ఆస్పరి** మండలం ములుగుందం గ్రామంలో ఇఒఆర్‌డి నరసింహా రెడ్డి అధ్యక్షతన 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. డిఎంహెచ్ఒ రామగిడ్డయ్య, డాక్టర్ రఘురాం రెడ్డి, దుర్గమ్మ, అంగన్వాడీ సూపర్‌వైజర్ పద్మావతి, పంచాయతీ కార్యదర్శులు జంప్లా నాయక్, శ్రీలక్ష్మి, విఆర్ఒ సుప్రియ పాల్గొన్నారు. **దేవనకొండ** ఎంపియుపి పాఠశాల ఆవరణలో 'ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. శిబిరంలో 450 మంది రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారులు విజయ్ కుమార్, చంద్రశేఖర్, అరుణ, జ్యోతి, లింగప్ప, కల్యాణ్, అతావుల్లా, సిహెచ్ఒ భాగ్యలక్ష్మి, ఇఒఆర్‌డి సూర్యనారాయణ, ఆరోగ్య సూపర్‌వైజర్లు హనుమంతమ్మ, పద్మావతి, శ్రీధర్, రంగస్వామి, పంచాయతీ కార్యదర్శులు అబ్దుల్ రహీం, రిబీక పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని కర్నూలు బైపాస్ రోడ్డు (పాత షాదీఖానా) క్విబులా కాలనీలో అర్బన్ హెల్త్ సెంటర్‌లో 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను ప్రారంభించారు. వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... అందరికీ సంపూర్ణ వైద్యం అందించడమే 'జగనన్న ఆరోగ్య సురక్ష' ధ్యేయమని పేర్కొన్నారు. మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ రఘు, వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్, కమిషనర్ గంగిరెడ్డి, నాయకులు బుట్టా రంగయ్య పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలంలోని చిన్నతుంబలం గ్రామంలో 'జగనన్న ఆరోగ్యశ్రీ సురక్ష' నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి ఆరోగ్య యువజన, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య సంరక్షణ పథకం కింద గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అధికారులు వీరేంద్ర గౌడ్, ప్రభాకర్, శాంతి జ్యోతి పాల్గొన్నారు. **మంత్రాలయం**లోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లో 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రారంభించారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డిలు సర్పంచి భీమయ్యతో కలిసి అక్కడ ఏర్పాటు చేసిన పలు స్టాల్స్‌ను సందర్శించారు. తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఒ మణిమంజరి, ఇఒఆర్‌డి ప్రభావతి, ఐసిడిఎస్ సిడిపిఒ నాగమణి, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, ఎపిఒ తిమ్మారెడ్డి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, సచివాలయ మండల కోకన్వీనర్ వికెసి.రాఘవేంద్ర ఆచారి, ఉప సర్పంచి హోటల్ పరమేష్, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి, నాయకులు కృష్ణస్వామి, జనార్ధన్ రెడ్డి, శివకుమార్, భాస్కర్, వీరారెడ్డి, మారెప్ప, సల్మాన్, కయ్యూన్, డానియల్ పాల్గొన్నారు. **చిప్పగిరి** మండలం నగరడోన గ్రామంలోని ఓ ప్రయివేట్ హాలులో 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను తహశీల్దార్ లక్ష్మీనారాయణ, మండల వైద్యాధికారి జమీల్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి నారాయణ స్వామి, సర్పంచి మల్లమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నుంచి వచ్చిన గైనకాలజిస్ట్ డాక్టర్ సమత, డాక్టర్ బాల సిద్ధార్థ, పిఎంఒఎ ఆంజనేయులు, ఆలూరు నుంచి డాక్టర్ శేఖర్, వైద్యాధికారి జమీల్ అహ్మద్‌లు శిబిరానికి హాజరైన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఎంపిటిసి సరోజమ్మ, వైసిపి నాయకులు నాగేంద్ర, విఆర్ఒ కిష్టప్ప, సిహెచ్ఒ వెంకటేశ్వర్లు, ఫార్మాసిస్ట్ కృష్ణ పాల్గొన్నారు.


కౌతాళంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి


ఆదోనిలో కంటి పరీక్ష చేయించుకున్న ఎమ్మెల్యే


ఆస్పరిలో పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ రామగిడ్డయ్య


ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి

బలవర్ధకమైన ఆహారంతో రక్తహీనత నివారణ : తహశీల్దార్

ప్రజాశక్తి - చిప్పగిరి

గర్భిణులు, బాలింతలు రక్తహీనత నివారణకు తప్పనిసరిగా బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసూన సూచించారు. మంగళవారం నగరడోన గ్రామంలో బాల్య వివాహాలు, న్యూట్రిషన్, గ్రోత్ మానిటరింగ్‌పై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైద్యుల సలహాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని తెలిపారు. అంగన్వాడీల ద్వారా ఇస్తున్న బలవర్ధకమైన ఆహారాన్ని గర్భిణులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

పెద్దకడబూరు : మండలంలోని రంగాపురం గ్రామంలో కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మహేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఎస్ఐ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఊరి బయట ఈడిగ హరిచంద్ర గిల్లుకు సూగూరు క్యాంపు నుంచి కర్ణాటక మద్యం రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. హరిచంద్ర దగ్గర నుండి 96 టెట్రా 90 మిల్లీలీటర్ల ప్యాకెట్లు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితుని అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు తెలిపారు.

ఈసీ ఉస్మాన్ బాషకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రం

గోనెగండ్ల : మండలంలోని ఉపాధి హామీ చట్టంలో ఇంజినీరింగ్ కన్సల్టెంట్‌గా పని చేస్తున్న ఉస్మాన్ బాష ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా కర్నూలులో ఆయన ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. మండలంలో 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనులను విస్తృత పరిచి ప్రజలకు ఉపాధి కల్పించడంలో ప్రతిభ కనబరిచినందుకు జెసి నారపురెడ్డి మౌర్య, ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. మంగళవారం ఆయనకు ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ నాగేష్, ఎఒ బాబు భాస్కర్, ఎపిఒ మహ్మద్ బాష, ఉపాధి సిబ్బంది అభినందనలు తెలిపారు.


ప్రశంసా పత్రం అందుకుంటున్న ఉస్మాన్ బాష

వాలంటీరు హత్య కేసు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో సంచలనం రేపిన వాలంటీరు హరిబాబు హత్య కేసులోని ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఆదోని డీఎస్పీ శివ నారాయణ స్వామి తెలిపారు. మంగళవారం ఆదోని టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మృతుని తల్లి ఈరమ్మ ఫిర్యాదు మేరకు ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాలతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సిఐలు శ్రీనివాస్ నాయక్, విక్రమ సింహా, హెచ్‌సి సుదర్శన్, పిసి ఆంజనేయులు, హెచ్‌జి గోవర్ధన్ సింగ్ టీమ్‌గా ఏర్పడి దర్యాప్తు చేపట్టామని చెప్పారు. విఆర్ఒ ముందు నిందితుడు భీమన్నతోపాటు సహకరించిన తండ్రి ఈరన్న లొంగిపోయారన్నారు. ఇద్దరు నిందితులను పోలీసుల ముందు ప్రవేశపెట్టగా హత్యకు గల కారణాలు, చేసిన విధానంపై విచారణ జరిపామన్నారు. హత్యకు వాడిన గొడ్డలి, కాల్చిన బట్టలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



నిందితులను చూపుతున్న డీఎస్పీ శివ నారాయణ స్వామి

చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులు ఐక్యం కావాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి బాబు

ప్రజాశక్తి - ఆదోని

కార్మిక చట్టాలను సంరక్షించుకునే దిశగా కార్మికులు ఐక్యం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు కోరారు. వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ (డబ్ల్యుఎఫ్‌టియు) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు కార్యాలయం వద్ద మంగళవారం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు కార్మికులకు ఎలాంటి హక్కులూ లేకుండా చేయాలని కార్మిక చట్టాలపై పరోక్షంగా దాడులు చేస్తున్నారని తెలిపారు. కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి కార్మికులు, ఉద్యోగులు వివిధ రూపాల్లో నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తున్నా ప్రభుత్వాలు స్పందించకపోవడం దుర్మార్గమని విమర్శించారు. భవిష్యత్తులో ప్రపంచ పెట్టుబడుదారుల నుంచి కార్మిక హక్కులను, చట్టాలను కాపాడుకోవడానికి డబ్ల్యుఎఫ్‌టియు ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.తిప్పన్న, పిఎస్.గోపాల్, మండల కార్యదర్శి బి.వీరారెడ్డి, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి.హనుమంతు, నాయకులు శంకర్, చంద్ర, గోవిందు, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు బి.రంగ, బసప్ప ఉన్నారు.


నిరసన తెలియజేస్తున్న నాయకులు

వాల్మీకులను మోసం చేసిన జగన్

- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి
- బాబు అరెస్టుకు నిరసన దీక్షలు

ప్రజాశక్తి - మంత్రాలయం

వాల్మీకులను మోసం చేసిన గజదొంగ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు విమర్శించారు. మంగళవారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో రాఘవేంద్ర సర్కిల్‌లో నియోజకవర్గ వాల్మీకి నాయకులు సామూహిక రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ముందుగా టిడిపి వ్యవస్థాపకులు కీర్తిశేషులు ఎన్‌టి.రామారావు, వాల్మీకి మహర్షి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. రాఘవేంద్ర సర్కిల్ నుంచి వాల్మీకి మహర్షి విగ్రహం వరకు, శ్రీమఠం ముఖద్వారం వద్ద ఉన్న శ్రీరాముని విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, చంద్రబాబుకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాల్మీకులకు పెద్ద పీట వేస్తామని గత ఎన్నికల్లో చెప్పి రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి లేకుండా చేశారని విమర్శించారు. చంద్రబాబు అరెస్టు దేశంలోనే కలవరం కలిగిస్తోందని, ఇదంతా రాజకీయ కక్షగా ప్రజలు చూస్తున్నారని తెలిపారు. జగన్ ఒత్తిడికి సిబిఐ తలొగ్గి చంద్రబాబును ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు అరెస్టు తర్వాత టిడిపికి ఆదరణ పెరిగిందని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా తిక్కారెడ్డి కావడాన్ని ఎవరూ ఆపలేరని తెలిపారు. అనంతరం టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబును అరెస్టు చేయడం సిగ్గు చేటని, జగన్ ఎన్ని కుట్రలు చేసినా కడిగిన ఆణిముత్యంలా ఆయన బయటికొస్తారని తెలిపారు. దీక్షలో వాల్మీకి నాయకులు పెద్దకడబూరు మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, కోసిగి మండల కన్వీనర్ జ్ఞానేష్, బీసీ సీనియర్ నాయకులు వక్రాని వెంకటేష్, నాడిగేని అయ్యన్న, నాడిగేని రంగన్న, చావిడి వెంకటేష్, బీసీ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, పంపాపతి, కురుగోడు, నాడిగేని వీరారెడ్డి, చిన్నబొంపల్లి మాజీ సర్పంచి నరసింహులు, పెద్దబొంపల్లి జనార్ధన్, ఆంజనేయ, కొలిమి వెంకటేష్, ఆర్లబండ రామాంజనేయులు, చిలకలడోన హనుమంతు, నక్కి వెంకటేశ్వర్లు, లక్ష్మారి నరసింహులు, రామయ్య, ఆర్‌టిఎస్ కన్వీనర్ దశరథ రాముడు, కాత్రికి మాజీ సర్పంచి చంద్ర, కామవరం మాజీ సర్పంచి రంగస్వామి, మబ్బు ఆంజనేయ, తలారి ఆంజనేయ, వగరూరు పవన్ కుమార్ రెడ్డి, గోపాల్, కేశన్న, ఎరిగేరి బసవరాజు, కౌతాళం భీమయ్య, హనుమాపురం ఈరన్న, ముచ్చిగేరి ఈరన్న, బెళగల్ గుండేష్, ఉరుకుందప్ప, బసవరాజు, గోపాల్, హుస్సేని, శాతనూరు వెంకటేష్, వారం గోపాల్ కూర్చున్నారు. వీరికి మద్దతుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు సుధీర్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చిన్న బసప్ప, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, అశోక్ రెడ్డి, చిన్నతుంబలం వీరేష్ గౌడ్, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు మారెప్ప, యోబు, మైనార్టీ నాయకులు టిప్పు సుల్తాన్, వగరూరు అబ్దుల్, కోసిగి హుస్సేన్ సాబ్, ఉలిగయ్య, రాగన్న, భాస్కర్ రెడ్డి, పవన్ కుమార్, మేకల నరసింహులు, శివ, రామకృష్ణ పాల్గొన్నారు. **ఆదోని**లోని ఎన్‌టిఆర్ విగ్రహం ముందు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఎస్టీలు హనుమాన్ నగర్ మాజీ కౌన్సిలర్ నరసింహులు, మహదేవ, ఉరుకుంద, కేశప్ప, సూరి, సూరి, మహాదేవ, మస్తాన్, రవి, గోవిందప్ప కూర్చుని సంఘీభావం తెలిపారు. టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు మాట్లాడారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని విమర్శించారు. టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, నాయకులు రంగస్వామి నాయుడు, సాకరే మారుతి రావు, రామస్వామి, బుద్ధారెడ్డి, బ్రహ్మ, లక్ష్మీనారాయణ, మాబాష, అంజనప్ప, రంగన్న, కృష్ణారెడ్డి, విరుపాక్షి, వీరేష్, పెద్దతుంబలం నాగరాజ్, షరీఫ్, మారుతి నాయుడు, సిద్ధార్థ నాయుడు, ఉరుకుంద, గోవిందప్ప, తెలుగు రైతు జిల్లా నాయకులు సాయిబాబు, మాబాష, శివప్ప, కృష్ణారెడ్డి, ఆది శేషి రెడ్డి, బసవ ఉన్నారు. అలాగే టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ ఆధ్వర్యంలో ఖాజీపురా ప్రాంతంలో ఇంటింటికీ వెళ్లి సంతకాల సేకరణ చేపడుతూ పోస్టు కార్డు ఉద్యమం ఉధృతం చేశారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్, సాధిక్ వలీ, మండగిరి బాబురావు, బెస్త నరసింహులు, ఖాదర్ బాష, వెంకటేష్, రాము, గిరిధర్, భారత్, వీరేష్, టిడిపి ముస్లిం, మైనార్టీ కార్యకర్తలు తాహెర్, అయాన్, మన్సూర్, నూర్ బాష, కలందర్, అక్రం పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని 3వ వార్డులో 'బాబుతో నేను' నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టు తీరును వివరించారు. 'భవిష్యత్తుకు గ్యారెంటీ' గురించి వివరించారు. బాబు అరెస్టును నిరసిస్తూ బీవీ నాయకత్వంలో చేపట్టిన దీక్షలు 21వ రోజుకు చేరాయి. నాయకులు తురేగల్ నజీర్ అహ్మద్, సుందర్ రాజు, రంగస్వామి గౌడ్, రాందాస్ గౌడ్, కటారి రాజేంద్ర, మిఠాయి నరసింహులు పాల్గొన్నారు.


మంత్రాలయంలో మాట్లాడుతున్న సోమిశెట్టి


ఆదోనిలో మాట్లాడుతున్న మీనాక్షి నాయుడు


ఎమ్మిగనూరులో దీక్షల్లో కూర్చున్న బీవీ, నాయకులు



ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- మంత్రి అజయ్ మిశ్రాను భర్తరఫ్ చేయాలి - బ్లాక్ డేలో రైతు, కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల డిమాండ్

ప్రజాశక్తి - నంద్యాల

రైతులకు మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లఖీంపూర్ ఖేరీ ఘటనకు కారణమైన కేంద్రం శాఖ సహాయ మంత్రిని భర్తరఫ్ చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు లఖీంపూర్ ఖేరీ ఘటన, ప్రధాని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అక్టోబర్ 3న బ్లాక్ డేను జరపాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం గాంధీ చౌక్ నుండి కల్పనా సెంటర్ వరకు కళ్ళకు నల్ల గంతలను కట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, జిల్లా నాయకులు నరసింహ నాయక్, స్వాములు, సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్, పి వెంకట లింగం, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి రంగనాయకులు, రైతు సంఘం నాయకులు సురేష్, పిడియస్ యు నాయకులు రాంబాబు, రైతు, సిఐటియు, కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వేగవంతంగా రైతులను, కార్మికులను కార్పొరేట్ పెట్టుబడిదారులకు బానిసలుగా చేయడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి వాటిని రైతులు పోరాటం చేసి వెనక్కు తీసుకునేలా చేసిన తర్వాత రైతులకు అనేక రకాల హామీలను ఇచ్చి నేటికీ నెరవేర్చకపోవడం దుర్మార్గమని



నంద్యాల : నిరసన తెలుపుతున్న నాయకులు

అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పించి, రోజువారి కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం ఇంటికి సాగనంపెంతవరకు పోరాటం ఆగదని అన్నారు. **ఏఐటియుసి, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో..** సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు అక్టోబర్ 3న బ్లాక్ డేను జరపాలని పిలుపులో భాగంగా నంద్యాలలోని శ్రీనివాస్ సెంటర్ ఎన్టీఆర్ సర్కిల్ నందు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రఘురామమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివ బాలకృష్ణ నిరసన తెలిపారు. డి శ్రీనివాసులు, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో నల్ల గుడ్డలు కట్టుకొని రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు టౌన్ కార్యదర్శి గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి బెస్తరాజు మాట్లాడారు. సిఐటియు రూరల్ కార్యదర్శి సి నాగన్న సిఐటియు నాయకులు కృష్ణ, పాండు, స్వాములు, వెంకటేశ్వర్లు, నాగశేషులు, బాలు, బిసన్న కార్మికులు పాల్గొన్నారు. **ఆత్మకూర్:** బిజెపి కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం, నంద్యాల టర్నింగ్ రైతు సంఘం అధ్యక్షులు మహబూబ్ బాషా, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి వీరన్న, సీఐటీయు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్‌లు అన్నారు. నంద్యాల టర్నింగ్‌లో నిరసన తెలిపారు. సీఐటీయు అధ్యక్షులు రజాక్, ఉపాధ్యక్షులు రణధీర్, రైతు సంఘం నాయకులు అంబయ్య, కిరణ్, పాల శివుడు, మహమ్మద్, లింగ మూర్తి, శికామణి, రైతులు, తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** రైతు సంఘం జిల్లా నాయకులు మిగతా 6వ పేజీలో...

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

అట్టహాసంగా ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం లాంటిదని ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషాలు అభిప్రాయపడ్డారు. మంగళవారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని ములసాగరంలో వున్న ఎంఎస్ నగర్ వైయస్ఆర్ హార్బన్ హెల్త్ సెంటర్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపి, ఎమ్మెల్యే, ఎమెల్సీ, మున్సిపల్ ఛైర్ పర్సన్ షేక్ మాబున్నిసా, ముస్లిం మైనారిటీ రాష్ట్ర సలహాదారుడు అబీబుల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్షతో ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందుతుందని పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఐదు దశలుగా నిర్వహిస్తున్నామని, ఆశా వర్కర్లు, వాలంటీర్లు మమేకమై ప్రతి ఇంటిని జల్లెడపట్టి సర్వే చేసి ప్రతి ఇంట్లో బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు చేస్తారని వివరించారు. అవసరాన్ని బట్టి యూరిన్ మలేరియా, డెంగ్యూ, కఫం పరీక్షలు కూడా చేస్తారని తెలిపారు. ఇలా ఏడు రకాల పరీక్షలు నిర్వహించి ప్రతి ఇంటికి లో ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై ఒక నివేదిక ఇచ్చి ఆరోగ్య శ్రీ పథకాన్ని ఎలా వినియోగించుకోవాలో, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకునేలా అవగాహన కల్పిస్తారన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనత నివారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి మందులు ఇవ్వడమే కాకుండా మ్యాపింగ్ చేసి ఫుడ్డు సప్లిమెంటేషన్ కోసం వాలంటీర్లు చర్యలు చేపడతారని తెలిపారు. మెడికల్ కళాశాల ఏర్పాటు చేర్పాటుతో పాటు ప్రజలకు మంచి చేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని వారు ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ రాష్ట్ర దృశ్యకలాల డైరెక్టర్ సునీత


జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ను ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితరులు

అమృతరాజ్, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, మున్సి పల్ వైస్ చైర్మన్‌లు గంగిశెట్టి శ్రీధర్, పాం షావలి, కౌన్సిలర్స్ అనురాధ, మనోరంజని, లక్ష్మీదేవి, మాజీ కౌన్సిలర్ పుల్లమ్మ,వైద్య అధికారులు అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు : నందికొట్కూరు మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆర్థర్ ప్రారంభించారు. గ్రామంలో 250 మందిని గుర్తించి టోకెన్లు పంపిణీ చేశామన్నారు. వైద్య నిపుణులతో పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్వో శారద, డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఎంపీపీ మురళీకృష్ణ రెడ్డి, ఎంపీడీవో శోభారాణి, తాసిల్దార్ రాజశేఖర్ బాబు, వీరం రాఘవరెడ్డి, సర్పంచ్ జయ లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ సురేష్ యాదవ్, హరి సర్వోత్తమ రెడ్డి, దా మగట్ల రత్నం, ఏవోషేక్షావలి, సుకుర్ మియా, మల్యాల శంకర్, నాయకులు వెంకటేష్, ఏఎన్ఎమ్స్, స్టేట్ వైఎస్ఆర్సిపి డాక్టర్ వింగ్ అధికార ప్రతినిధి మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల : జిల్లా ఐసిడిఎస్ అధికారి పిడి నిర్మల, తాసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, ఎంపీడీవో వెంకన్న, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బేతంచర్ల పట్టణం, బుగ్గాన పల్లిలో ప్రారంభించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ తిప్పమ్మ, రాధమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార స్టాళ్లు విశేషంగా ఆకట్టుకున్నాయి.

పాములపాడు : మండలంలోని చెలిమిళ్ళ గ్రామంలో ఎంపీడీవో గోపికృష్ణ, సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి, ఈవోఆర్డి శ్రీనివాస్ నాయుడు, మండల వైద్య అధికారిని గులాబ్ షా జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభించి ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్యం అందించారు. మరోపక్క ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పాములపాడు సూపర్వైజర్ సమక్షంలో పోషకాహారలతో స్టాల్ ఏర్పాటు చేయగా ఎంపీడీవో, సర్పంచ్, అధికారులు స్టాల్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల వైసిపి నాయకులు అంబయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున, టీబి సూపర్వైజర్ చెరుకు రవికుమార్, పంచాయతీ కార్యదర్శి శివలింగం, సిబ్బంది పాల్గొన్నారు.

చాగలమర్రి : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం లాంటిదని సర్పంచ్ ఈదుల సరోజమ్మ, ఎంపిపి వీరభద్రుడు మిగతా 6వ పేజీలో...


వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, జేసి

పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నాం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన అనర్హుల ఓటర్ల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని బూత్ స్థాయి అధికారులతో ఇంటింటి విచారణ చేపట్టి ఓటర్ల జాబితాలో సవరించే ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేశ్‌కుమార్ మీనాకు నివేదించారు. మంగళవారం ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణకు సంబంధించి ఓటర్ల జాబితా పునః పరిశీలన, 6,7,8 ఫామ్‌ల స్వీకరణ, ఇంటింటి సర్వే, డూప్లికేట్, షిఫ్టెడ్, డెత్ ఎలెక్టోరల్స్, జంక్ క్యారెక్టర్, 10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న హౌసెస్, ఎపిక్ కార్డ్స్ జనరేషన్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా కలెక్టర్ తో పాటు, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికా రులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన అనర్హుల ఓటర్ల ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని బూత్ స్థాయి అధికారులతో ఇంటింటి విచారణ చేపట్టి స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు సూచించిన 11,113 డూప్లికేట్, షిఫ్టెడ్, డెడ్ ఓటర్లకు గాను 4,376 ఓటర్లు పెండింగ్లో ఉన్నాయని ఫ్రీజింగ్ తొలగించిన వెంటనే మిగిలినవి పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. అలాగే ఫారం – 6, 7, 8లకు సంబంధించి స్వీకరించిన 31,891 దరఖా స్తులను ఇంటింటి వెరిఫికేషన్ చేయించి జాబితాలో పొందు పరుస్తామ న్నారు. షిఫ్టెడ్, డూప్లికేట్, డెడ్, జంక్ క్యారెక్టర్స్,10 కంటే ఎక్కువ ఓట్లు వుండి పెండింగ్‌లో ఉన్న వాటికి సంబంధించి ఇంటింటి సర్వేలో పూర్తిస్థా యి విచారణ చేపట్టి ఓటర్ల జాబితాలో సవరిస్తామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 73,597 ఎపిక్ కార్డుల జనరేషన్ కు చర్యలు తీసుకుంటా మని కమిషనర్‌కు నివేదించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, దాసు, వెంకటరెడ్డి, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.


రిలే నిరాహార దీక్షలు చేస్తున్న బలిజ సంఘం నాయకులు

వైసిపి పాలనకు చమరగీతం పాడాలి : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి పాలనకు చమరగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయ సమీపంలో టిడిపి బలిజ సంఘం నాయకులు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నిరాహార దీక్షలు నిర్వహించారు. బలిజ సంఘం నాయకులు దంతెల రమణ, బీగాల రామచంద్రుడు, గాలి శివుడుల ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బీసీ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి నియంత పాలనకు ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. దీక్షలో మండల అధ్యక్షుడు ములే రామేశ్వరరెడ్డి, బనగా నపల్లె మేజర్ గ్రామపంచా యతీ ఉపసర్పంచ్ బురానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, టిడిపి మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు లాయర్ నాగేంద్ర రెడ్డి, టిప్ టాప్ కలాం, అల్తాఫ్ హుస్సేన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆళ్లగడ్డలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం సిరివెళ్ల పట్టణ టిడిపి నాయకులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సిరివెళ్ల టిడిపి మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు యామ గుర్రప్ప, సూర రామ, పిపి లింగమయ్య తదితరులు మాట్లాడారు. జనసేన మండల కన్వీనర్ పసుల నరేంద్ర, సజ్జల లింగమయ్య, యామా శ్రీకాంత్, గోవర్ధన్, రాజేష్, గోపాల్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా టిడిపి నేతలు చేపట్టిన దీక్షలు మంగళవారం కొనసాగాయి. ఈ సందర్భంగా టిడిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరు రామలిం గారెడ్డి పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు విడుదల ఎంతవరకు ఆందోళన కొనసాగి స్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పఠాన్ వలి, ఖాజా, షర్ఫుద్దీన్, మన్సూర్, అలి హుస్సేన్, శేషన్న, శరత్, నాగేంద్రం, బాల నరసింహుడు, నర్ల రాఘవ రెడ్డి, పరమేష్, జంగాల పెద్దన్న తదితరులకు బన్నూరు రామ లిం గారెడ్డి, సీనియర్ నాయకులు శివరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్, మండల అధ్యక్షు డు శివ ప్రసాద్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దు ల్లాపు రం బాషా తదితరులు సంఘీభావం తెలిపారు.


కలెక్టర్‌తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూమా

బొగ్గు లైన్ నిర్వాసితులకు స్థలాలు చూపించిన తర్వాతే ఖాళీ చేయించండి

- కలెక్టర్‌తో చర్చలు జరిపిన భూమా

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

నంద్యాల పట్టణంలోని బొగ్గు లైన్ నివాస రోడ్డు విస్తరణ నిర్వాసితులకు స్థలాలు చూపిన తర్వాతనే ఖాళీ చెయించాలని నంద్యాల మాజీ శాసనసభ్యులు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి భూమా బ్రహ్మ నందరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి బొగ్గు లైన్ నిర్వాసితుల సమస్యలను వివరించారు. అనంతరం భూమా మాట్లాడుతూ బాధితులకు పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించి రహదారి ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు. స్థలాలలో ఇళ్లు నిర్మించేం దుకు కూడా బాధితుల తరుపున కృషి చేస్తానని అన్నారు.

నూతన వైద్యశాల భవనం ప్రారంభం

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడు పట్టణంలో నూతనంగా నిర్మించిన వైద్యశాల భవనాన్ని ఎమ్మెల్యే శిల్పా చక్ర పాణి రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధునిక వసతులతో 30 పడకలతో ఏర్పాటు చేసిన వైద్యశా లకు మంచి పేరు తీసుకురావాలని వైద్యులకు సూచించారు. వైద్యు లు సమయపాలన పాటించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వైద్యశాలకు ఒక కమిటీ ఏర్పాటు చేస్తామని ఆ కమిటీ పర్యవేక్షణలో వైద్య బృందం ఉంటుందని తెలిపారు. పతిపక్ష నాయకులు పదేపదే ఎక్కడ అభివద్ధి అని దిక్కులు చూస్తున్నారని ఇది అభివృద్ధి కాదా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శిల్పా భువనేశ్వర రెడ్డి, దేశం తిరుపం రెడ్డి, అంబాలా ప్రభాకర్ రెడ్డి, మండల నాయకులు అధికారులు పాల్గొన్నారు.


వైద్యశాల గదులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

అభివృద్ధిని అడ్డుకోవడమే టిడిపి పని

- బొగ్గు లైన్ నివాసితులకు ఇళ్ల స్థలాలు ఇచ్చాకే ఖాళీ చేయిస్తాం
- ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

బొగ్గు లైన్ విషయంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ప్రజలను మభ్యపెట్టి రాజకీయం చేస్తున్నాడని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఛాంబర్ లో చైర్మన్ షేక్ మాబున్నీ సాతో కలిసి ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. గత రెండు రోజులు గా బొగ్గులైన్ ప్రజలకు అన్యాయం జరిగిపోయిందని, వారికీ ప్రత్యామ్నా యం చూపకుండానే ఇళ్లు కూల్చుతున్నారని తెలుగుదేశం నాయకులు ప్రజలను మభ్య పెడుతూ ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. అక్కడి ప్రజలకు పట్టాలు ఇచ్చామని టిడ్కో, జగనన్న లేవుట్‌లలో బాధితు లకు ఇంటి స్థలాలు ఇచ్చామన్నారు. అయితే అధికారులు ఇళ్ల స్థలాలు సమయానికి చూపించలేకపో యారని, తొందరలోనే వారికీ కేటాయించిన ప్లాట్లు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

చూపించాకే ఖాళీ చేయించడం జరుగుతుందన్నారు. ఈ కాలనీల్లో ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. బొగ్గులైన్ రోడ్డు వెడల్పుకు కరోనా సమయం కంటే ముందుగానే టెండర్ ను 18 కోట్లతో పిలవడం జరిగిందన్నారు. ప్రత్యామ్నాయం చూపించి ఖాళీ చేయిస్తామని వారికీ ఆరోజే మాట ఇచ్చామన్నారు. దశాబ్దలుగా అక్కడే నివాసం ఉంటున్న వీళ్ల కోసం ఆనాడు తన తండ్రి శిల్పా మోహన్ రెడ్డి, అప్పటి ఎంపీ ఎస్పీవై రెడ్డి ఇరువురు భూమి కొనుగోలు చేసి వారికీ ఇళ్ల కేటాయిస్తే అడ్డుకున్నది టిడిపి వారే కదా అన్నారు. అక్కడికి వెళ్లిన ఫరూక్‌ను ప్రజలు నిలదీశారని అన్నారు. కేవలం రాజకీయ దురుద్దేశ్యం తోనే ప్రజలను రెచగొడుతున్నారని శిల్పా రవి మండిపడ్డారు. నంద్యాలలో ప్రతి విషయం లో అడ్డుకోవడమే పనిగా మాజీ ఎమ్మెల్యే పెట్టుకున్నాడని అన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. భూమా బ్రహ్మానందరెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగి శెట్టి శ్రీధర్, ఫాంషావలి దృశ్య కళల అభివృద్ధి బోర్డు చైర్మన్ సునీత తదితరులు పాల్గొన్నారు.


అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఫారెస్ట్ అధికారులు విద్యార్థులు

వన్యప్రాణులకు హాని తలపెటొద్దు : సెక్షన్ ఆఫీసర్

ప్రజాశక్తి - రుద్రవరం

అటవీ ప్రాంతంతోపాటు అటవీ తీర ప్రాంతంలో సంచరించే వన్య ప్రాణులకు హాని తలపెట్టవద్దని అటవీశాఖ సెక్షన్ అధికారులు శ్రీనివాసరెడ్డి, రాణెమ్మ గ్రామస్తులకు సుచించారు. వన్యప్రాణుల మాస ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని హరినగరం గ్రామంలో మంగళవారం వన్యప్రాణుల సంరక్షణపై ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా డిఎఫ్ఓ వినీత్ కుమార్ రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు ఆదేశాల మేరకు అక్టోబర్ 2, తేదీ నుండి 8, తేదీ వరకు వన్య ప్రాణుల మాసోత్సవాలను అటవీ సమీప ప్రాంత గ్రామాలలో నిర్వహించి వన్యప్రాణుల సంరక్షణ అడవుల ప్రాముఖ్యత తదితర అంశాలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాసులు, బీట్ అధికారులు రామకృష్ణ, సురేంద్ర గౌడ్, నరసింహారెడ్డి, ప్రొటెక్షన్ వాచర్లు కిట్టు, సాయి, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** వన్య ప్రాణులను రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చాగలమరి మండల అటవీశాఖ అధికారి పెద్దన్న తెలిపారు. మండలంలోని నగలపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు లలిత కుమారి, ఉపాధ్యాయులు పియస్ దావూద్ ఎఫ్‌బిఓ నాగేష్ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - నంద్యాల

మూమెంట్ ఇండియా సూచనల మేరకు మదర్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ, నంద్యాల ఫౌండర్ అండ్ సీఈవో మేడిద రామారావు ఆధ్వర్యంలో కస్తూర్భగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) వైయస్సార్ నగర్ నందు మానవ అక్రమ రవాణాపై అవగాన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ – 2 శివరాం ప్రసాద్, బర్డ్స్ జిల్లా కో–ఆర్డినేటర్ వై వెంకటేశ్వరరావు, వరల్డ్ విజన్ ఇండి యా ప్రాజెక్ట్ ఆఫీసర్ డి తిరుపతి రావు మానవ అక్రమ రవాణాపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమము లో వక్తలు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా జరుగుతున్నవిధానం, మీద తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,బాలికలు మొదటి ప్రయారిటీ, నైతిక విలువలు,


సదస్సులో మాట్లాడుతున్న ప్రాజెక్టు ఆఫీసర్ తిరుమల రావు

బాల్యవివాహాలు, విద్య ప్రాముఖ్యత తదితరల వాటిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వరల్డ్ విజన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ తిరుపతి రావు హక్కులను వివరించారు. బర్డ్స్ జిల్లా కో–ఆర్డినేటర్ వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాల్య వివాహాల జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ స్వర్ణలత ఉపాధ్యాయులు విద్యార్థినులు, పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డు దేవ నగర్‌లో 150వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కౌన్సిలర్ మీసా చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని గడపగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. వార్డు ప్రజలు ముఖ్యంగా ఎలక్ట్రికల్ సమస్య డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, రెండవ క్లస్టర్ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, వైసిపి కౌన్సిలర్స్ వార్డ్ ఇన్చార్జిలు, ప్రభాకర్, దేవనగర్ బాష, కార్ రవికుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిఎస్‌లలో ఎస్‌పి వార్షిక తనిఖీలు

ప్రజాశక్తి - మహానంది/బండి ఆత్మకూరు


మహానంది పిఎస్‌లో కేసులను పరిశీలిస్తున్న ఎస్‌పి

వార్షిక తనిఖీ ల్లో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మహానంది పోలీస్ స్టేషన్, బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఇటీవల కాలంలో చదువుకున్నవారు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు సైబర్ నేరాల బారిన పడుతున్నారని అన్నారు. యువత అత్యాశకు పోకుండా ఈ సైబర్ నేరాల నుండి జాగ్రత్త పడాలని అన్నారు. మహానంది పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలిగించకుండా, ప్రశాంతమైన వాతావరణ కల్పించే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. క్షేత్ర పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఫుడ్ సేఫ్టీ నుంచి లైసెన్స్ పొంది భక్తులకు క్వాలిటీ ఫుడ్ అందజేస్తూ భక్తులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించే విధంగా మసలు కోవాలని అన్నారు. గత వారం రోజుల క్రితం మహానంది బోయలకుంట్ల రహదారిలో దొంగతనాలకు పాల్పడిన దొంగలను నాలుగు రోజుల్లో పట్టుకుంటామని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహానంది క్షేత్ర పరిధిలో గుట్కా, సిగరెట్లు, మద్యపానం అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల రూరల్ సిఐ రవీంద్ర, ఎస్‌పి సిసి నాగరాజు, మహానంది ఎస్సై నాగేంద్రప్రసాద్, మహానంది పోలీస్ సిబ్బంది, సచివాలయ మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర భూ సర్వేకు సహకరించండి

- జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజశక్తి - గడివేముల

సమగ్ర భూ రీ సర్వేకు రైతులు సహకరించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం నాడు మండలంలోని బూజునూరు గ్రామంలో ఆకస్మికంగా రి సర్వే పనులను పరిశీలించారు. రిసర్వే పనులు డిసెంబర్ 31 తేదీ నాటికి అన్ని గ్రామాల్లో ఆర్ ఓ ఆర్ తో సహా పూర్తి చేయాలని అన్నారు. రీ సర్వే చేసే ముందు గ్రామంలో గ్రామ సభ నిర్వహించుకుని భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు ఫోటో ఆధార్ పరిశీలించి మరుసటి రోజు రిసర్వే నిర్వహించాలన్నారు. గతంలో మాదిరిగా గొలుసులతో కాకుండా రోవర్ ద్వారా రీ సర్వే చేస్తారు కాబట్టి రైతులకు కొలతలో ఎలాంటి ఇబ్బంది ఉండదని ఒకవేళ భూమిలో పంట ఉన్నా కూడా రోవర్ ద్వారా చేయడం చాలా సులువు అని టెక్నాలజీ మీద రైతులకు అవగాహన లేక ముందుకు రావడంలేదని సంబంధిత అధికారులు అవగాహన కల్పించి సమగ్రంగా రి సర్వే పనులు పూర్తి చేయాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణ నిర్వహణకు తనిఖీ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - రుద్రవరం



పర్యావరణ పరిరక్షణ నిర్వహణ కొరకు తనిఖీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఫారెస్ట్ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అహోబిలం ఫారెస్ట్ సెక్షన్ పరిధిలోని బోరింగ్ బేస్ క్యాంప్ దగ్గర పర్యావరణ పరిరక్షణ తనిఖీ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బోరింగ్ బేస్ క్యాంపు నుంచి పావన లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి వెళ్లే వాహనాలను నియంత్రించేందుకు అలాగే వాహనాల వల్ల వెలువడే కాలుష్యాన్ని నివారించేందుకు తనిఖీ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనదారులు, భక్తులు, పర్యాటకులు, బాటసారులు తాము ఉపయోగించిన వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్ బాటిల్లు కవర్లు ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక తొట్లల్లో పడవయ్యాలన్నారు. అలాగే అడవిలో సంచరించే సమయంలో అడవి జంతువులకు హాని తలపెట్టకుండా వాహనాలను నడపాలన్నారు. అడవుల సంరక్షణ కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

పల్లె వెలుగు ప్రయాణికులకు బహుమతులు

ప్రజాశక్తి-డోన్

డోన్ నుంచి కర్నూలుకి కర్నూలు నుంచి డోన్‌కు పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులకు బహుమతులను అందించినట్లు డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.శశిభూషణ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 15వ తేదీ నుంచి సెప్టెంబర్ 30 తేదీ వరకు డోన్ నుండి కర్నూల్ కు పల్లె వెలుగు బస్సుల నందు ఏర్పాటుచేసిన గిఫ్ట్ బాక్స్ నందు ప్రయాణికులు తమ టికెట్ వెనకాల వారి పేరు, ఫోన్ నెంబర్ రాసి గిఫ్ట్ బాక్స్ నందు వేసిన వారికి మంగళవారం డ్రా తీయడం జరిగిందన్నారు. గిఫ్ట్ బాక్స్ స్కీమ్ లో ఎంపికైన ముగ్గురు ప్రయాణికులు ఉలిందకొండకు చెందిన జి నాగార్జున కు మొదటి బహుమతి, వెల్దుర్తికి చెందిన అల్లా బకాష్‌కు రెండో బహుమతి, కర్నూలుకు చెందిన సి.దత్తాత్రే యకు మూడవ బహుమతి అందించినట్లు తెలిపారు. అనంతరం గెలుపొందిన ముగ్గురు ప్రయాణికులకు బస్టాండ్ నందు ప్రయాణికుల సమక్షంలో బహుమతులను అందించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు సంసాద్ ఆదర్శ గ్రామ యోజన సమావేశం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన ఈ నెల 4వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు సంసాద్ ఆదర్శ గ్రామ యోజన సమావేశం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జరిగే ఈ సమావేశానికి జిల్లాలోని నంద్యాల, జూపాడుబంగ్లా, ఉయ్యాలవాడ, కోవెలకుంట్ల మండలాలకు సంబంధించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, చార్జ్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొంటారని ఆయన తెలిపారు. సంసాద్ ఆదర్శ గ్రామ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- బనగానపల్లె రూరల్

మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 125 ప్లేట్లను పంపిణీ చేశారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థి అప్పాజీ మురళి మోహన్ రావు జన్మదిన సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్నం భోజనంకు కావలసిన భోజన ప్లేట్లను పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం నాయకులు సొసైటీ మాజీ అధ్యక్షులు వైవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ 1987- 88 సంవత్సరం విద్యార్థుల తరపున 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జి. గోపాల్ రెడ్డి, కె .రామ మద్దిలేటి రెడ్డి, కోడి నాగేష్ బాబు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనాధ శవానికి 'ఆ నలుగురు'

ప్రజాశక్తి - బేతంచెర్ల



అనాధ శవాన్ని అంత్యక్రియలకు తీసుకెళ్తున్న 'ఆ నలుగురు' బృందం

బేతంచెర్ల మండల కేంద్రంలో అనాథగా జీవిస్తున్న సుమారు 40 సంవత్సరాల వ్యక్తి బేతంచెర్లలో అంబేద్కర్ విగ్రహం దగ్గర, గత రాత్రి అకస్మాత్తుగా మృతి చెందాడు. బేతంచెర్ల పోలీసు వారు దర్యాప్తు చేసి, మృతుడు అనాథ అని, మృతునికి ఎవరూ లేనందు వల్ల, అతని అంత్యక్రియలు నిర్వహించమని ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వన్నూరు బాషాకు తెలిపారు. ఆయన తమ సంస్థ సభ్య బృందంతో, బేతంచెర్ల స్మశాన వాటికలో మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, నాగేశ్వర్ రెడ్డి, లక్ష్మీరాఘవ, యూసుఫ్, అక్బర్, మబాష, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రామతీర్థ క్షేత్రంలో హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పుట్టాలమ్మ పరశు రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం హుండి లెక్కింపు చేసినట్లు ఆలయ పర్యవేక్షణ అధికారి హరిచంద్ర రెడ్డి, ఈవో సాయి జయచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ పుట్టాలమ్మ పరశు రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో హుండి లెక్కింపు ద్వారా 16,34, 340 రూపాయలు వచ్చాయన్నారు. అలాగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హుండీ లెక్కింపులో 3,03,475 రూపాయలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమం ఆర్ .కష్ణాపురం గ్రామ పెద్దలు, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో లెక్కింపు చేశారు.

నేడు దిశా సమావేశం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన ఈ నెల 4వ తేదీ సాయంత్రం 4 గంటలకు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ (దిశా) సమావేశం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జరిగే ఈ సమావేశానికి జిల్లాలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, దిశా కమిటీ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు పాల్గొనాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మెరుగైన వైద్యం బాధ్యత వైద్యులదే : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని, నాణ్యమైన వైద్యం అందించే బాధ్యత వైద్యులదే అని ఆత్మకూరు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శ్రీశైలం నియోజకవర్గం కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో రూ.3.90 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను శాసనసభ ఎథిక్స్ కమిటీ చైర్మన్, శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మన నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రిల మీద ప్రత్యేకమైన దృష్టి ఏర్పాటు చేసి ఎంతో మెరుగైన వైద్యం ప్రజలకు అందించాలని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు డాక్టర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రాయుడుకు ఎమ్మెల్యే సూచించారు. ఆసుపత్రిలో డెలివరీ కేసులు గాని, ఇంకేదైనా సంబంధించిన ఆపరేషన్ పరంగా వచ్చిన రోగులకు మంచి భోజనం అందించాలని అందుకు తన వంతు సాయం చేస్తానని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రాబోయే రోజులలో వంద పడకల హెల్త్ సెంటర్‌గా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం శిల్పా భువనేశ్వర్ రెడ్డి, ఆత్మకూరు మున్సిపా లిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా మారుఫ్, జడ్పిటిసి సభ్యులు శివశంకర్ రెడ్డి, ఎంపీపీ నల్లకాల్వ తిరుపాలమ్మ, వైయస్సార్ పార్టీ ఆత్మకూరు టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ మీర్, వైఎస్ఆర్ పార్టీ ఆత్మకూరు మండల ప్రెసిడెంట్ రాజమోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి, సింగల్ విండో చైర్మన్ సురేష్, ఆత్మకూరు మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ రషీద్, ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను, డాక్టర్ ఆసియాను గజమాలతో సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలి : సిపిఎం



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

ఆత్మకూరు పట్టణంలోని సిహెచ్‌సిని వంద పడకల ఆసుపత్రిగా మార్చి మౌలిక వసతులు కల్పించి హాస్పటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం 30 పడకల హాస్పటల్ ప్రారంభోత్సవం సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హాస్పటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని, ఎక్స్రే రే సౌకర్యం అందుబాటులో తేవాలని, పేషంట్లకు ప్రజానీకానికి తాగునీటి కొరకు ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని, బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి మెమోరాండం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ పోస్టు లను భర్తీ చేస్తామని, హాస్పటల్లో వంద పడకల ఆసుపత్రిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఏ సురేంద్ర, డి రామ్ నాయక్, వీరన్న, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య



పాములపాడులో: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం


5వ పేజీ తరువాయి... జడ్పిటిసి లక్ష్మీదేవి పేర్కొన్నారు. మండలంలోని మల్లెవేముల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార స్టాల్ విశేషంగా ఆకట్టుకుంది. మల్లెవేముల, గొట్లూరు,రాజోలి, కలుగోట్లపల్లెగ్రామాలలో ఇంటింటికి వెళ్ళి వైద్య పరీక్షలు నిర్వహించి టోకన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ జిల్లా అధ్యక్షుడు బాబులాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, గొట్లూరు ఉపసర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి,తహసీల్దారు సుభద్రమ్మ, ఎంపీడీవో మహబూ బ్ దౌలా,మండల వైద్యాధికారి ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** అందరికీ సంపూర్ణ వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ధ్యేయం అని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. మండలంలోని తుమ్మలపెంట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును జిల్లా పరిషత్ చైర్మన్ ప్రారంభించారు. అనంతరం క్యాంపులోని మెడిసిన్ కౌంటర్లలో అవసరమైన మెడిసిన్స్ అన్ని వచ్చాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ మొలక రాజారెడ్డి, మండల ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, తిమ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల రూరల్ :** నంద్యాల మండల పరిధిలోని చాపిరేవుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ షేహలాం ఆధ్వర్యంలో, పాండురంగాపురం గ్రామం లో ఎంపియుపి పాఠశాల నందు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నంద్యాల మండల అధ్యక్షులు శెట్టి ప్రభాకర్, ఎంపిడిఒ సుగుణ శ్రీ, తహశీల్దార్ శ్రీనివాసులు, యన్ ఆర్ ఇ జి యస్, పి. డి రామచంద్ర రెడ్డి, ఇఒఆర్‌డి మహీధర్ రెడ్డిలు ప్రారంభించారు. **రుద్రవరం :** జగనన్న ఆరోగ్య సురక్ష అందరికీ రక్ష అని జెడ్పిటిసి సభ్యురాలు మాధవి అన్నారు. మండల పరిధిలోని నరసాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తహాశీల్దార్ రవీంద్రప్రసాద్, ఎంపీడీవో మధుసూదనరెడ్డి పర్యవేక్షణలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. వైద్య శిబిరంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కౌంటర్లు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న నరసాపురం తిమ్మనపల్లె తిప్పారెడ్డిపల్లె గ్రామాల ప్రజలకు ప్రత్యేక వైద్యాధికారులు లక్ష్మీ ప్రసన్న గైనకాలజిస్ట్, దిలీప్ కుమార్ రెడ్డి ఆర్థోపెడిక్, అలాగే నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జయలక్ష్మి, డాక్టర్ బాబు, రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రసాదు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని టాస్క్ ఫోర్స్ సభ్యులైన ఎఫ్డిపి నోడల్ ఆఫీసర్ జగదీష్ చంద్ర రెడ్డి, ఏవో చంద్రశేఖర్ సందర్శించారు. వైద్య శిబిరం నందు మాజీ సర్పంచ్ వైసీపీ మండల అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల:** మండలంలోని లక్ష్మాపురం సచివాలయం2,(ప్రాతకోట గ్రామాల లో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జెడ్పిటిసి పుల్యాల దివ్య, మండల వైసీపీ అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడారు. సర్పంచ్ పిట్టల శేషమ్మ, ఎంపీడీవో వెంకటరమణ, తహాశీల్దార్ భారతి, తదితరులు పాల్గొన్నారు. **మహానంది :** మండలంలోని గాజులపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ బుడ్డా రెడ్డి యశస్విని ప్రారంభించారు. ఎంపీడీవో శివ నాగజ్యోతి, తహసిల్దార్ జనార్ధన్ శెట్టి, డాక్టర్ వెంకటరెడ్డి పాల్గొనిఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు వైద్య పరీక్షలను నిర్వహించి, మందులను ఉచితంగా అందజేసారు. **డోన్:** పట్టణంలోని బుగ్గన శేషరెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వైద్యుల ద్వారా ఉచితంగా మందులు, అద్దాలు అందజేస్తారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి,కౌన్సిలర్లు విమల,ఆర్ట్ రమణ,కో ఆప్షన్ సభ్యులు కుమ్మరి రాజు సిబ్బంది పాల్గొన్నారు. **బనగానపల్లె:** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, ఎంపీడీవో శివరామయ్య, ఎంపీపీ మానసవీణ, పట్టణ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు మెంబర్ కుమ్మరి సురేష్ బాబు, వైసిపి నాయకులు ఈశ్వర్ నాయక్ ఈసారి ఎల్లయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. **వెలుగోడు :** అబ్దుల్లాపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వెలుగోడు సహకార సంఘం అధ్యక్షులు వంగాల నాగేశ్వర్ రెడ్డి, తహాసిల్దార్ నారాయణరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ పక్కూర్ బాష, వైద్యులు పాల్గొని మాట్లాడారు.



నందికొట్కూరు : టోకెన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



డోన్ :జగనన్న ఆరోగ్య సురక్ష బుక్ లేట్ ను అందిస్తున్న మున్సిపల్ చైర్మన్



రుద్రవరం : వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రసాద్

5 నుండి 'మళ్లీ జగనే రావాలి'



ప్రజాశక్తి - బనగానపల్లె

రాష్ట్రంలో 'మళ్లీ జగనే కావాలి మళ్ళీ జగనే రావాలి' కార్య క్రమం బనగానపల్లె నియోకవర్గస్థాయిలో ఈనెల 5వ తేదీ నుండి వైసిపి కార్యకర్తల మండల సమా వేశాలు నిర్వహిస్తున్నట్లు వైసిపి జిల్లా కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈనెల 5న ఉదయం 9-00 గంటలకు బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వైసిపి మండల స్థాయి సమావేశం, మధ్యాహ్నం 3-00 గంటలకు కోవెలకుంట్ల పట్టణంలోని శివ కాశీ కళ్యాణమండపం మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 6న ఉదయం 9-00 గంటలకు కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సాయి సదన్ కళ్యాణ మండపంలో, మధ్యాహ్నం 3-00 గంటలకు సంజామల మండల అభివృద్ధి కార్యాలయ అవరణంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 7న ఉదయం 9-00 గంటలకు అవుకులోని మూలమ్మ గుడి అవరణంలో వైసిపి కార్యకర్తల మండల స్థాయి సమావేశాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా వైసిపి నంద్యాల జిల్లా కో ఆర్డినేటర్లు అకేపాటి అమర్నాథ్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాం భూపాల్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. అయా మండలాల్లో నిర్వహించే మండల స్థాయి సమావేశాలకు ఆయా మండలలలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరుకావాలని కోరారు.

ఆర్‌బికెల్లో సబ్సిడీ శనగ విత్తనాలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ



మండలానికి 900 క్వింటాళ్ల శనగ విత్త నాలు మంజూరైనట్లు ఏవో కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రబి సీజన్ కు సంబంధించి 40 శాతం సబ్సిడీపై విత్తనాలు వచ్చాయన్నారు. క్వింటాల్ ధర రూ.8100 కాగా 40 శాతం సబ్సిడీ రూ.3240 పోగా, రైతుకి క్వింటాల్‌కి రూ.4860 ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శనగ విత్తనము జేజి-11 రకాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. శనగ విత్త నాలు కావలసిన రైతులు తమ రైతు భరోసా కేంద్రాల నందు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ తీసుకుని వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రైతులు తీసుకున్న శనగ విత్తనాలను కచ్చితంగా పంట సాగు చేసి ఈ క్రాప్ చేసుకోవాలన్నారు. **నంద్యాల రూరల్:** సబ్సిడీ శనగ విత్తనాలను రైతు భరోసా కేంద్రంలో ఇస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు పేర్కొన్నారు. శనగ విత్తనములు కావలసిన రైతులు స్థానిక రైతు భరోసా కేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. **పగిడ్యాల:** రాయితీ శనగలు మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి జ్యోతి కుమార్ తెలిపారు. ఆయన మాటాడుతూ 350 క్వింటాళ్ల శనగలు మండలానికి కేటాయించడం జరిగిందన్నారు. ఒక క్వాంటం శనిగల ధర రూ. 8100 కాగా రూ 3240 రాయితీ పోగా రూ. 4860 రైతు చెల్లిం చాలని తెలిపారు. 20 కేజీ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. రైతులు రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - చాగలమర్రి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా నోడల్ అధికారి జగదీస్ చంద్రారెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని మల్లెవేముల గ్రామంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. మల్లెవేముల గ్రామంలో ఎఎన్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న మంజుల జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో చేపట్టిన సర్వేలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నట్లు స్థానిక వైద్యాధికారిణి జగనన్న ఆరోగ్య సురక్ష జిల్లా నోడల్ అధికారి జగదీశ్ చంద్రారెడ్డికి ఫిర్యాదు చేయడంతో ఆయన ఆమెను విధులపట్ల నిర్లక్ష్యం వహించకూడదని మందలించారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు డా.కె.రాధికా జ్యోతి, డా.ఎ.చంద్రశేఖర్ రెడ్డి, డా.శివమోహన్, డా.అంజలి, వైఎస్సార్సిపి మండల అధ్యక్షుడు జి.కుమారెడ్డి, పార్టి సినియర్ నాయకులు జగదీశ్వరరెడ్డి, సర్పంచ్ ఈదుల సరోజమ్మ, ఉపసర్పంచ్ వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మానందచారికి సేవారత్న అవార్డు

ప్రజాశక్తి - బనగానపల్లె



అవార్డును అందుకుంటున్న బ్రహ్మానందచారి

మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జేఎస్ఎస్ బ్రహ్మానందచారి మహాత్మా గాంధీ శాంతి సేవ రత్న అవార్డును అందుకున్నారు. హైదరాబాదులో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిటీ కల్చర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ శాంతి సేవ రత్న అవార్డును బ్రహ్మానంద చారికి కేంద్ర మాజీ మంత్రి భారత రాష్ట్ర సమితి అధికార ప్రతినిధి వేణుగోపాల చారి, మనం ఫౌండేషన్ అధ్యక్షుడు లాయర్ చక్రవర్తి, సాయి అధ్యక్షుడు పూసపాటి బాలాజీ, సినిమా హీరో, మా తెలంగాణ అధ్యక్షుడు కిరణ్, సినీ నిర్మాత ఎంఇఆర్ చౌదరి, జడ్జి మధుసూదన్ రావుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. బ్రహ్మానంద చారిని సన్మానించి అవార్డును అందజేశారు. ఈ పురస్కారం ఇచ్చిన మనం ఫౌండేషన్ అధ్యక్షుడు లాయ ర్ చక్రవర్తికి తనకు సహకరించిన వారికి బ్రహ్మానంద చారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్పూర్తితో మరిన్నీ సేవా కార్యక్రమాలు చేస్తానని బ్రహ్మానంద చారి తెలిపారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

5వ పేజీ తరువాయి... బి రామేశ్వరరావు, సీనియర్ నాయకులు యాదాటి నాగేంద్రుడు, మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్ఆర్ రమణల ఆధ్వర్యంలో మండల సెంటర్లోని బస్టాండ్ సెంటర్లో నిరసన తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు గోవర్ధన్, బాల యేసు, బ్రహ్మయ్య ఆచారి సేవాభారత్ నాయకులు షర్ఫుద్దీన్ రైతులు, తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** సున్ని పెంటలో హైదరాబాద్ -శ్రీ శైలం హైవేపై సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మునిపాటి చిన్న మారెన్న ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు జి.నాగసైదయ్య, సిఐటియు నాయకులు, జి.మల్లికార్జున, నాగ వెంకటేష్, పి.పెద్ద పౌలయ్య, పి.గాలెయ్య, రంగ స్వామి, భీమలింగడు. పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల:** సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బేతంచర్ల పట్టణం సమీప పి పి.సూర్యనారా యణ జంక్షన్ దగ్గర రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు, రైతు సంఘం నాయకులు బి. రామాంజనేయులు ఎస్‌కే బాష అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు వై ఎల్లయ్య, సిఐటియు జిల్లా నాయకులు వైబి. వెంకటేశ్వర్లులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, రైతు సంఘం నాయకులు డివైఎఫ్ఐ టౌన్ కార్యదర్శి మధుశేఖర్, జై శ్రీనివాసులు, సిహెచ్ మద్దిలేటి స్వామి, ఎం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.సుబ్బరాయుడు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు అర్.ఈశ్వరయ్య,ఎఐటియుసి జిల్లా నాయకులు యన్నా.భార్గవ్‌ల ఆధ్వర్యంలో బేతంచెర్లలో, ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలో నిరసన చేశారు. ఈ కార్యక్రమం సిఐటియు మండల కార్యదర్శి యస్.రహంతుల్లా అధ్యక్షతన జరిగింది. అనంతరం వి.సుబ్బరాయుడు, ఆర్.ఈశ్వరయ్య,వై.భార్గవ్‌లు మాట్లాడారు. నిరసన అనంతరం మండల కేంద్రంలో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు, నాయకులు ఎం.తిమ్మయ్య,ఎస్ జాఫర్, ఎపి.రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సీతారాపురం వెంకటే శ్వర్లు, కె.రామ్మోహన్,నాయకులు పి. రామతిమ్మారెడ్డి, ఎస్.మాబు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్‌లో..** బస్టాండ్ వద్ద సిఐటియు నాయకులు రత్నమయ్య, రాజు డేవిడ్ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. కిసాన్ మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బండి ఆత్మకూరులో..



బేతంచెర్లలో..



నందికొట్కూరు టౌన్ : కేజీ రోడ్డుపై రాస్తారోకో నాయకులు


త్వరలో ఆర్‌బికెల్లో యూరియా

- ప్రజాశక్తి కథనానికి స్పందన



ప్రజాశక్తి - అవుకు

త్వరలోనే రైతు భరోసా కేంద్రాల్లో యూరియాను రైతులకు అందు బాటులో తీసుకొస్తామనిమండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ పేర్కొ న్నారు. అవుకు పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈనెల 1న ప్రజాశక్తి పేపర్లో ప్రచురితమైన యూరియా కొరత రైతుల అవస్థలు అనే శీర్షికకు వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ పట్టణంలోని శ్రీనివాస, ఎంసీఎస్, భవాని ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేసి యూరియా కొరత లేకుండా రైతులకు ఎంఆర్పి ధర కంటే ఎక్కువ అమ్మకూడదని డీలర్లను హెచ్చరించారు. అంతేకాకుండా యూరియాను వేరే మందుకు అనుసంధానం చేయకుండా కేవలం యూరియాను రైతులు అడిగిన వెంటనే అంది ంచాలని సూచించారు. రైతులు మందులను కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లు వేయించుకోవాలని తెలిపారు.



నకిలీ రిజిస్ట్రేషన్‌పై విచారించి సస్పెండ్ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి -ప్యాపిలి

నకిలు రిజిస్ట్రేషన్ చేసిన వారిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోయిలకొండ నాగరాజు, నక్కి శ్రీకాంత్, సిఐటియు మండల కార్యదర్శి చిన్న రెహమాన్ పేర్కొన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సుధాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ సెక్రెటరీ సంతకం ఫోర్జరీ చేసి రిజిస్టర్ చేసిన వారిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామాంజనేయులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలంలోని అంబాపురం గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రజల తాగునీటి సమస్యను ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవతో పరిష్కరించారు. మండల ప్రజా పరిషత్ నిధులతో కొత్త మోటర్ ఏర్పాటు చేసి, స్థానిక ఎస్సీ కాలనీ వాసులకు మంగళవారం తాగునీటి కొరతను వారు తీర్చారు. అంబాపురం గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీవాసుల దాహార్తిని తీర్చినందుకు ఎంపీపీ బుగ్గన. నాగభూషణం రెడ్డికి ఆర్ డబ్ల్యు ఎస్ ఉన్నతాధికారులకు సదరు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు : నందికొట్కూరు
ఐపీ నెంబర్ 16/22

జై. ధర్మ శంకరయ్య తండ్రి ఆంజనేయులు రామసముద్రం గ్రామం జూపాడుబంగ్లా మండలం, నంద్యాల జిల్లా.
...పిటిషనర్

వర్సెస్

1) రమేష్ తండ్రి రమణ జంపాల అపార్ట్మెంట్, నంద్యాల చెక్ పోస్ట్, కర్నూల్ టౌన్. R1
2) సునీత భర్త రామకృష్ణ గుడ్‌షఫర్డ్ స్కూల్ దగ్గర, కర్నూల్ టౌన్ R2
3) అలీ భాష తండ్రి. Not known, టీవీ మెకానిక్, వెంగల్ రెడ్డి కాలనీ, ఆత్మకూరు టౌను నంద్యాల జిల్లా. R3
4) కురువ రవి తండ్రి Not known, మిట్ట కందాల గ్రామం, పాములపాడు మండలం, నంద్యాల జిల్లా. R7
5) గొల్ల వెంకటేశ్వర్లు తండ్రి వెంకటస్వామి, రియల్ ఎస్టేట్ వ్యాపారం, గుడ్‌షఫర్డ్ స్కూల్ దగ్గర, నంద్యాల చెక్ పోస్ట్, కర్నూల్ టౌన్ R9
6) బాలరాజు తండ్రి Not known, వ్యవసాయం చెరుకుచర్ల గ్రామం, మిడ్తూరు మండలం నంద్యాల జిల్లా. R10
7) శెట్టి ప్రదీప్ తండ్రి శెట్టి ఎల్ల స్వామి, వ్యవసాయం రామసముద్రం గ్రామం, జూపాడు బంగ్లా మండలం, నంద్యాల జిల్లా. R12
8) లక్ష్మీ భర్త Not known, జెసిబి ఓనర్ విశ్వసాయి అపార్ట్‌మెంట్, నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు టౌను. R17
9) గొల్ల గంగా తండ్రి బాలరాజు.ఆర్ వడ్డీ వ్యాపారం, డాక్టర్స్ కాలనీ, కర్నూల్ టౌను. R21

పై దావా నందు పిటిషన్ బాకీ దివాళా కొరకు పైకోర్టు నందు దావా దాఖలు చేసి ఉన్నారు. ఇందుకుగాను 11-10-2023న ఉదయం 10:30 గంటలకు పై రెస్పాండెంట్స్ హాజరు కొరకు వాయిదా పై కోర్టు వారు వేసినారు. ఇందుకు ఏమైనా ఆక్షేపణాలు ఉన్నచో పై రెస్పాండెంట్స్ ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ హాజరు కావాలని లేనిచో కోర్టు వారు పిటిషనర్ పరం చేయగలరు.

పై కోర్టు వారి అనుమతితో

వాయిదా తేదీ: 11-10-2023

కే.భాస్కర్,
పిటిషనర్ పరం న్యాయవాది,
నందికొట్కూరు.
సెల్ నెంబర్ : 9441731216